నవభూమి
జిల్లా అనుబంధం
04 అక్టోబర్,2024 శుక్రవారం పేజీలు:11
www.epaper.navabhoomi.in

20న హైదరాబాదులో జరిగే టియుసిఐలో ఇఫ్ట్

యూనియన్ విలీనం

◆ ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ పిలుపు

పాల్వంచ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: ఈ నెల 20న హైదరాబాదులో జరిగే టియుసిఐ లో ఇఫ్ట్ యూనియన్ విలీన సభను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణ పరిధి లోని కేజీబీవీ హాస్టల్ లో ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు అనుబంధం) ఆధ్వర్యంలో ఈ నెల 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియాలో, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ను విలీనం చేసే సభను జయప్రదం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) యూనియన్ 1978 అస్సాం రాష్ట్రం లోని గౌహతి పట్టణంలో కార్మిక వర్గ సమస్యల కోసం ఆవిర్భవించిందన్నారు. సుమారు గడచిన ఐదు దశాబ్దాలుగా సంఘటిత రంగంలో, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, వారి శ్రమకు తగ్గిన ఫలితం దక్కాలని సుదీర్ఘంగా ఎన్నో అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందన్నారు. ఇప్పటికీ అదే విధంగా కార్మికుల పక్షాన వారి హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాడటం లో ముందు వరుసలో ఉంటుందని అన్నారు. దేశంలో అధికారం చేపట్టిన బి జె పి ప్రభుత్వం అండదండలతో బడా కార్పొరేట్ కంపెనీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కార్మిక శ్రమను దోచుకుంటూ పెట్రేగిపోతున్నటువంటి ఇలాంటి తరుణంలో సామాజిక బాధ్యత తో విప్లవకర ట్రేడ్ యూనియన్లు ఐక్యతగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో సంఘటిత రంగంలో గానీ, అసంఘటిత రంగంలోగానీ బలమైన కార్మిక సంఘం గా ఉన్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా యూనియన్ లో విలీనం చేయడానికి ఐఎఫ్టియు, టియుసిఐ కమిటీలు గత రెండు సంవత్సరాల కాలంగా పలు దఫాలుగా చర్చలు నిర్వహించి చివరగా టియుసిఐ లో ఐఎఫ్టియు యూనియన్ విలీనం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగం గానే ఈనెల 20న హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు కమిటీల ఆధ్వర్యంలో విలీన సభ నిర్వహించుకొని, ఇక ముందు నుండి కార్మికులకు, కష్టజీవులకు అండగా టియుసిఐ యూనియన్ పేరుతో ఉద్యమాలు నిర్వహించాలని, అందు కోసం జరిగే సభను జిల్లాలోని సంఘటిత రంగ, అసంఘటితరంగా కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షులు వేల్పుల రమేష్, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు మీనా, లక్ష్మి, అచ్చమ్మ, రజిత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలను మరింత

అభివృద్ధి చేస్తా

◆ రూ.60 కోట్ల వ్యయంతో పాల్వంచ కొత్తగూడెం

◆ స్థానిక శాసనసభ్యులు కూనంనేని

పాల్వంచ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: సుమారు 60 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో పాల్వంచ, కొత్తగూడం పట్టణాలను మరింత అభివృద్ధి చేయనున్నట్లు కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణం లో నూతనంగా నిర్మించి, ఇటీవలే ప్రారంభమైన ప్రెస్ క్లబ్ లో అయన తొలిసారిగా ఏర్పాటు చేసిన పాత్రియుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం తో ఒక్క రోజు కూడా విశ్రాంతి లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా ప్రజలు తనను ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించారని, అందుకు ప్రతి ఫలంగా నియోజక అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల అభిమానం పొందాలని మరింత అభివృద్ధి కోసం 30 కోట్ల వ్యయంతో అభివృద్ధికి ప్రణాళికను తయారు చేసి ముందుకెళ్తున్నట్లు అయన అన్నారు. పంచాయతీరాజ్ నిధుల నుండి 60 కోట్ల వేముతో పాల్వంచ కొత్తగూడం పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అదే విధంగా నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మీదుగా బైపాస్ రోడ్డు తో పాటు, నూతనంగా సీతారాం పట్టణం నుండి బూర్గంపాడు మండలం ఉప్పుసాక వరకు బైపాస్ రోడ్డుకు కూడా కృషి చేస్తున్నామన్నారు. పాల్వంచ పట్టణంలో నాలుగు సర్వే నెంబర్లలో ఇంటి నెంబర్ల కోసం ఉన్నతాధికారులతో చర్చిస్తున్నానన్నారు. పాల్వంచ పట్టణంలో మైనారిటీ డిగ్రీ కాలేజీ నిర్మాణం కోసం కార్యచరణ చేపడుతున్నానన్నారు. పాల్వంచ, కొత్తగూడెం లో జంట నగరాలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. పాల్వంచలో రెండు సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా సబ్ స్టేషన్స్ కూడా కావలసిన చోట ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగూడెం లో విమానాశ్రయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిస్తున్నామన్నారు. అన్ని అనుమతులు తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, కానీ ఫారెస్ట్ పరిధిలో గుట్టలు అడ్డంగా ఉండటం వల్ల కొంత మేర ప్రభుత్వం ఆలోచిస్తుందని వివరించారు. అనిశెట్టిపల్లి వద్ద విమానాశ్రయం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎన్ ఎం డి సి ని పునరుద్ధరణ చేసేందుకు కూడా చర్చలు జరుగుతున్నాయని కూనంనేని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబా, పూర్ణచందర్ రావు, బండి నాగేశ్వరావు, రాహుల్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ ప్రెస్‌క్లబ్
రి.నెం. 43/2019

మదర్ థెరీస్సా కళాశాలలో

బతుకమ్మ సంబరాలు


MOTHERTERESA
INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY

నల్లంటి నరసయ్యకు పరామర్శలు

సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 3 : పట్టణం లోని రాజీవ్ రోడ్డులో నివాసముంటున్న విశ్రాంత ఉపాధ్యాయులు నల్లంటి నర్సయ్యను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ , విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు గురువారం కలసి పరామర్శించారు.నర్సయ్య చిన్న కుమార్తె బన్ను(32)కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ గురువారం ఉదయం మరణించారు. బన్ను భౌతిక కాయాన్ని దర్శించి పలువురు సంతాపం తెలిపారు.విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు బద్రుద్దీన్ ,కేశవరెడ్డి,ప్రకాశరసవు,రామిశెట్టి సుబ్బారావు,పూర్ణ చంద్రరావు,మధుసూదనరాజు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నకేశవరావు నివాళి ఘటించిన వారిలో ఉన్నారు.

చదువు స్థాయిని విలువను గౌరవాన్ని తెస్తుంది

మెండి భాస్కర్

బూర్గంపాడు అక్టోబర్ 3 నవభూమి: బూర్గంపాడు మండలం వేపలగడ్డ గ్రామానికి చెందిన ఆదివాస నాయకుడు మెండి భాస్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచితంగా చదువు వైద్యం ప్రభుత్వం అందించాలని చదువుకునేవారు, అంటే తనకు చాలా ఇష్టమని తనకున్న ఆర్థిక ఇబ్బందులు వలన సరిగా చదువుకోలేకపోయానని అలా ఎవరు చదువును నిర్లక్ష్యం చేయకుండా అందరూ చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని చదువు మనిషిని స్థితిని పరిస్థితిని జీవితాన్ని మారుస్తుందని వారు తెలియజేశారు. తన పిల్లలు కూడా మంచిగా చదువుకొని గౌరవం తెచ్చేవారిగా ఉండాలని ఆరో తరగతి కొరకు దరఖాస్తు తన పెద్ద పాపకు చేశానని ఎవరైనా నవోదయకు దరఖాస్తు చేసిన వారు ఉంటే చదువుకోవటానికి వారికి పుస్తకాలు కావాలంటే తనకు తెలియజేయగలరని నవోదయ ఎంట్రన్స్ కొరకు సిద్ధపడుతున్న విద్యార్థులు ఎవరైనా ఉంటే తనకు వెంటనే సంప్రదించగలరని తెలియజేశారు.

సీతంపేటలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే

చింతకాని, నవభూమి, అక్టోబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను గురువారం మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో ప్రారంభించారు. పైలెట్ ప్రాజెక్టుగా సీతంపేట గ్రామాన్ని ఎంచుకున్న నేపథ్యంలో ఆర్డీవో గణేష్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గ్రామంలో మొత్తం 400 కుటుంబాలు ఉన్న నేపథ్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, ఎంపీడీవో రామయ్య ,ఈ ఆర్ డి ఓ కైసర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, నాయకులు మదుపల్లి భాస్కర్, నారపోగు కొండలరావు , కొప్పుల గోవిందరావు కొత్తపల్లి బసవయ్య, మేడా వెంకటరావు, ఓర్సు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరీస్సా కళాశాలలో బతుకమ్మ సంబరాలు

MOTHER TERESA INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
AUTONOMOUS
SATHUPALLY, KHAMMAM DISTRICT,TELANGANA-507303

MOTHER TERESA INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY

సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 3 : మదర్ థెరిస్సా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ వేడుకలను ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ ఆఫ్ మిస్ట్ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ సంబరాల్లో డిప్లమో, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, అగ్రికల్చరల్ డిప్లమో, విభాగంలో విద్యను అభ్యసిస్తున్న 255 మంది విద్యార్థినీలను 51 టీములుగా ఏర్పాటు చేసి పోటీ తత్వంతో బతుకమ్మలను తయారు చేయించామని డాక్టర్ హరికృష్ణ తెలిపారు. విద్యార్థినీలు సాంప్రదాయ వస్త్రాలంకరణలతో తెలుగుదనం ఉట్టిపడేలా ముస్తాబయ్యారన్నారు. సమీప ప్రాంతాల నుంచి తంగేడు, గానుగ, బంతి, చేమంతి, సంపెంగ, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, పోక బంతి, మల్లె, మందారం, మరువం, పారిజాతం, కమలం, తామర, గుమ్మడి, గులాబీ, పట్టుకుచ్చుల వంటి వివిధ రకాల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మలను కళాశాల ప్రాంగణంలో ఉంచి శ్రద్ధలతో, ఆటపాటలతో, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ తెలంగాణ సంస్కృతి గీతాలను ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ గౌరీ దేవిని పూజించడం జరిగిందన్నారు. అందంగా పేర్చిన బతుకమ్మలను బ్రాంచీల వారీగా ఉమెన్స్ వెల్ఫేర్ ఆఫ్ మిస్ట్ కమిటీ సభ్యులు పరిశీలించి టీములవారీగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందించడం జరిగింది అన్నారు. ఆశ్వీజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ పండుగను సాంప్రదాయపద్ధంగా జరుపుకుంటారని హరికృష్ణ వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మను తెలంగాణ రాష్ట్ర పండుగ నిర్వహించుకుంటున్నామన్నారు. ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ కోఆర్డినేటర్ పద్మజ్యోతి, కమిటీ సభ్యులు జి ఆశా రాణి, టి శ్రీదేవి విజేతలను ఎంపిక చేయగా ప్రిన్సిపల్ హరికృష్ణ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, మైక్రో ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.రామచంద్రరావు, సిఎస్సి విభాగం అధిపతి మహేశ్వరరావు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జననీ సీడ్స్ వారి ఆకాష్ బిజీ ప్రత్తి విత్తనాలతో అధిక దిగుబడులు

ఇల్లెందు రూరల్ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: ఇల్లెందు మండలం బొజ్జయిగూడెం గ్రామంలో పోదెం వీరస్వామి అనే రైతు చేనులో జననీ సీడ్స్ వారి ఆకాష్ బిజీ %××% ప్రతి విత్తనాన్ని రైతు క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ యొక్క ప్రదర్శనకు వివిధ గ్రామాల నుంచి 300 నుంచి 400 మంది రైతులపైగా పాల్గొన్నారు. ఆకాష్ ప్రత్తి విత్తనాన్ని సందర్శించారు. ఈ ప్రదర్శనకు కంపెనీ జోనల్ మేనేజర్ పి ఎస్ కోటేశ్వరరావు ముక్య అదితిగా పాల్గొని ఈ రకం అధిక వర్షాభావ పరిస్థితులలో తట్టుకొంటుందని, పచ్చ దోమ తెల్లదోమ తట్టుకొంటుందని, కాయ లావు ఉంటుందని, దగ్గర దగ్గర ఉంటుందిని, ప్రత్తి తీయుట చేలో సులువుగా ఉంటుందని వివరించారు. రైతులు అందరూ జననీసీడ్స్ వారి ఆకాష్ ప్రత్తి విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందాలని ఆయన కోరారు. ఆకాష్ ప్రత్తి చూసినా రైతులు ఈ విత్తనం చెలా బాగుందని రైతుల హర్షం వ్యక్తం చేశారు. ఆకాష్ నిటారుగా పెరిగి కాయలు చెట్టుకు 70 నుంచి 80 కాయలు ఉన్నాయి. ఈ కార్యక్రమానికి కంపెనీ ఏరియా మేనేజర్ ఎం వెంకన్న, కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ నారాయణదాసు మెట్టల కృష్ణ, మెట్టల వీరస్వామి, ఆవుల గోపి, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు

దుర్గామాతకు ఘనంగా పూజలు

టేకులపల్లి అక్టోబరు 3 నవభూమి ప్రతినిధి: దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రం టేకులపల్లిలోని బ్రహ్మంగారి దేవాలయం వీధిలో బి.ఆర్.ఎం.జి.వి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద గురువారం పూజలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాతకు ఘనంగా పూజలు

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేయాలి

టేకులపల్లి అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఉద్యోగ నియామకాలను చేపట్టడం అంటే సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించడమేనని, వెంటనే రేవంత్ రెడ్డి సర్కార్ను గవర్నర్ బర్తరఫ చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ కోర్టు అంటే గౌరవం లేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా ప్రజలు గౌరవించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మాల మాదిగలు కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్ళు లాంటివని పేర్కొన్న నాయకత్వం ఇప్పుడు మాదిగలను విస్మరిస్తుందని ఆయన విమర్శించారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే మాల సామాజిక వర్గానికి చెందినవాడు కావడం మూలంగానే మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మాలల పక్షపాతిగా వ్యవహరిస్తున్న మల్లికార్జున కార్గే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల భవిష్యత్తును ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని ఆయన పేర్కొన్నారు.

వెంకటరత్నం సేవలు చిరస్మరణీయం

సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి

గార్ల, నవభూమి, అక్టోబర్ 3: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసి ఆకాల మరణం పొందిన గార్ల మండలం మద్ది వంచ సిపిఐ నాయకుడు కట్టె బోయిన వెంకటరత్నం సేవలు చిరస్మరణీయమని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి అన్నారు. మద్ది వంచ లో గురు వారం జరిగిన వెంకటరత్నం సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ వెంకటరత్నం ఆశయ సాధన కోసం కార్య కర్తలు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్, ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం,మేకల సుఋణారావు, పగడాల నాగరాజు, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, సిపిఎం నాయకుడు ఇమ్మడి గోవింద్, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు గౌని భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభ
CPI

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు

పటిష్ట చర్యలు

- ◆ ప్రతి వారం అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లలో భోజనం నాణ్యతను తనిఖీ చేయాలి
- ◆ హాస్టల్‌లో పని చేసే వంట సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలి
- ◆ హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ◆ ప్రతి హాస్టల్‌లో విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు
- ◆ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్03: జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లాలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్, సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లలో అందిస్తున్న భోజనం, పిల్లలు పడుకునేందుకు డార్మెటరీ, మంచాలు, మరుగుదొడ్లు, స్నానాల గదుల లభ్యత, కుక్, వార్డెన్, హెల్త్ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి వారం జిల్లాలోని వివిధ వర్గాల అభివృద్ధి అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి, భోజనం నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో భోజన పదార్థాలు, సామాగ్రి సరఫరా టెండర్ జారీ చేసే సమయంలో గత రికార్డులను పరిశీలించి అర్హులకు, నాణ్యమైన పదార్థాలు సరఫరా చేసిన వారికే అందజేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో టాయిలెట్ల నిర్వహణ స్థితిగతుల వివరాలు కలెక్టర్ తెలుసు కున్నారు. ప్రతి రోజూ టాయిలెట్లను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్ లలో పారిశుధ్య నిర్వహణ సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వసతి గృహాలకు వచ్చిన ఆహార పదార్థాలు, సరుకుల నాణ్యతను పరిశీలించి డెలివరి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల డెలివరీ, స్టోరేజిలో వీరిని భాగస్వామ్యం చేయాలని అన్నారు. హాస్టల్ లో పిల్లలకు ఎప్పుడూ తాజా భోజనం అందించాలని, నిల్వ చేసిన ఆహారం అందించకూడదని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులు కొంత సమయం ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన స్పోర్ట్స్ మెటీరియల్ కల్పించాలని అన్నారు. పిల్లలు వినోదాత్మకంగా గడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్ లలో డోర్స్, కిటికీలకు వెంటనే మెష్ జాలీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాలికల హాస్టల్స్ లో రుతుక్రమం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ న్యాప్ కిన్ డిస్పోజల్ పై అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రతి శాఖ పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ వివరాలు ఆరా తీశారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర మంచాలు, పరుపులు ఉండాలని, తక్కువ ఉంటే అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. హాస్టల్స్ లో ఫుడ్ కమిటీ సంబంధిత విద్యార్థులతో ఏర్పాటు చేయాలని, ఫుడ్ కమిటీలో కొత్తగా చేరే పిల్లలను భాగస్వామ్యం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. దసరా సెలవులలో పిల్లలు ఉండని నేపథ్యంలో వసతి గృహాల్లో పనిచేసే వంట సిబ్బంది, వార్డెన్ లకు విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించడంపై అవసరమైన శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన అదనపు టాయిలెట్ల నిర్మాణం, ఉన్న టాయిలెట్ల మరమ్మత్తు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, ఆర్.సి.ఓ లు కత్తి వెంకట రామయ్య, కె. నాగేశ్వరరావు, ఇఇ లు పి. విన్సెంట్ రావు, ఎన్.ఎస్. రామ కోటి, డిఇ లు, ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడదో ఈ గ్రద్ద చర్లలో చెక్కర్లు

ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది



చర్ల అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సాయి నగర్ కాలనీ సమీపంలో జిపిఎస్ ట్రాకర్ తో ఒక గ్రద్ద వచ్చి సమీప గ్రామాన ఆగి సేదతీరుతున్నది. ఆ సమయంలో అక్కడకు స్థానికులు గమనించి ఇది ఎటు నుంచి వచ్చింది, ఇంత పెద్ద గ్రద్ద ఈ గత 20 సంవత్సరాలుగా కనుమరుగైన గ్రంథ మళ్ళీ మన మండలంలో తిరుగుతుందని, ఈ గ్రద్ద కాళ్లకు ఒక కెమెరా ఒక స్టిక్కర్ అంటించి ఉన్నాయని స్థానికులు భయాందోళన చెందారు. ఇది ఏ టెర్రరిస్టులో మన గ్రామంపై పంపించారని అనుమానాలు నెలకొన్నాయి. ఇది ఇలా ఉంటే కొంతమంది ఫారెస్ట్ అధికారులు చేరుకొని గ్రద్దను స్థానిక ఫారెస్ట్ ఆఫీసుకు తరలించి సురక్షితంగా తగిన ఆహారం పదార్థాలు పెడుతూ ఫారెస్ట్ ఆఫీసర్ల ఆధీనంలో ఉంచుకున్నారు. దీనిపై సర్వత్ర అనుమానాలు వెల్లువై చర్ల మండలంలో ఒక భయానిక వాతావరణం నెలకొన్నదని చెప్పుకోవాలి ఒకపక్క పోలీస్ కుంబింగ్ లతో మరోపక్క మావోయిస్టుల ఎన్కౌంటర్లతో గత ఆరు నెలల కాలం నుండి చర్ల మండల ప్రజానికం ఎప్పుడు ఏం జరుగుతుందో అనే వాతావరణంలో జీవిస్తున్నారు. ఈ అనుమానాలకు ఈ గ్రద్ద తోడై మరింత భయాందోళనకు గురిచేసింది అని స్థానికులు చర్ల మండల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రంథ ఎవరిది అనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది దీనిపై ఉన్నత అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించి ఈ గ్రద్దఎటు నుంచి వచ్చింది ఇది ఎవరిది ఏ సంఘానికి ఏ సంస్థకు చెందిన జిపిఎస్ ట్రాకర్ పెట్టి ఉన్నది దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఇటువంటి పెద్ద పెద్ద పక్షులపై నిగా ఉంచాలని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు

భర్త, అత్తమామలు వేధింపులు తట్టుకోలేక యువతి ఆత్మహత్య

ములకలపల్లి అక్టోబర్ 3 నవభూమి: ములకలపల్లి మండలం ముకమామిడి గ్రామములో గూగుల్ రవి, హుసేని లా కుమార్తె రేణుక వయసు 23 సంవత్సరాలు.రేణుక కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం దంతల తండ గ్రామ నివాసి అయిన భూక్య లాల్ సింగ్,బుల్లిల కొడుకు భూక్య బాబూలాల్ తో 22 మే 2022 లో బంధువులు, పెద్దల సమక్షంలో హిందూ సంప్రదాయం ప్రకారం వధువు ఇంటి వద్ద ముకమామిడి గ్రామంలోని వివాహం జరిపించారు. పెళ్లయిన సంవత్సరం నుండి ఇప్పటివరకు పిల్లలు పుట్టట్లేదని కారణంతో యువతి రేణుక భర్త, అత్త మామ లు కుటుంబ సభ్యులు మానసికంగా శారీరకంగా వేధిస్తుండడంతో మనస్థాపానికి గురై 27 సెప్టెంబర్ 2024 న పురుగుల మందు తాగి ఆస్పటల్ లో వైద్యం చేయిస్తూ ఉండగా 3 అక్టోబర్ 2024 న యువతి మరణించడం జరిగింది.రేణుక మరణంతో ముకమామిడి గ్రామంలో ఆ కుటుంబంలో సభ్యులు కన్నీరు మూన్నేరుతో శోకసముద్రంలో మునిగారు.

వివాహ సమయంలో తన కూతురికి కట్నంగా 12 లక్షలు నగదు,12 తులాల బంగారాన్ని ఇచ్చామని గత కొంతకాలం నుండి కూతురి భర్త లాల్ సింగ్ వాళ్ళ తల్లిదండ్రులు నా కూతురు నీ అనేక విధాలుగా చిత్రహింసలు వేధిస్తూ మానసికంగా శారీరకంగా హింసించడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేస్తూ మరణించింది అని యువతి రేణుక తల్లి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అఖిల పక్ష నాయకులు..కక్షపూరిత

చర్యలు మానుకోండి

తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 04 254 సర్వే నెంబర్ లొ 9.1 భూమి ఆక్రమించారని ఆరోపణలు అవాస్తమని గత కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమిలో నాటి ప్రభుత్వం ఉన్న సంభాని చంద్రశేఖర్ 2005 2006 సంవత్సరంలో అశోక్ కు అసైన్మెంట్ పట్టా ఒక్క ఎకరం పట్టా ఇచ్చారు కొప్పుల అశోక్ ఆక్రమించినటువంటి భూమి ఏమిలేదు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, తప్పుడు ప్రచారాలు మీ రాజకీయ లబ్ధికోసం చేస్తే దళితుడిని ఇబ్బంది పెడితే మాలమహానాడు మండల కమిటీ చట్టపరమైన చర్యలు తీసుకుంటదని మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి కాశిమల్ల మహేంద్రనాథ్ అఖిలపక్ష నాయకులను హెచ్చరిస్తున్నాను.మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ పై గత కొద్ది రోజులుగా వస్తున్న భూకబ్జా ఆరోపణలపై మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శికాశిమల్ల మహేంద్రనాథ్ తాజాగా స్పంది%శీ%చారు. భూకబ్జాలతో అతనికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు అతను భూకబ్జాకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ప్రభుత్వం కేటాయించిన ఎకరం భూమిలో మాత్రమే సేద్యం చేసుకుంటున్నాడని కావాలని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వ భూమి 9.1ఎకరాల భూమిని ఆక్రమించానని కొప్పుల అశోక్ పై కావాలని బురద జల్లుతున్నారని తిరుమలాయపాలెం మండలంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాలమహానాడు మండల ప్రధానకార్యదర్శి కాశిమల్ల మహేంద్రనాథ్ అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమిలో నాటి ప్రభుత్వం ఉన్న సంభాని చంద్రశేఖర్ 2005 – 2006సంవత్సరంలో అతనికి అసైన్మెంట్ పట్టా ఒక్క ఎకరం ఇచ్చారు. ఆనాడు కేటాయించిన భూమిలో భాగంగా ఒక ఎకరం వ్యవసాయం సేద్యం చేసుకుంటున్నాడని ఆయన అన్నారు.అతనికి కేటాయించిన భూమి కంటే(పార్ట్ 1...లో 0:26 గుంటల భూమి,పార్ట్ 2 లో 0:14గుంటల భూమి మొత్తం 1:00)ఎక్కువ ఉన్నట్లైతే ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలని, మిగిలిన 9.1ఎకరాలతో అతనికి ఎటువంటి సంబంధం లేదని మాలమహానాడు మండల ప్రధానకార్యదర్శి కాశిమల్ల మహేంద్రనాథ్ మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియ చేశారు .గతంలోని రాజకీయ విభేదాలను మనసులో పెట్టుకొని మంత్రి పొంగులేటి అనుచరుడు కొప్పుల అశోక్ ప్రభుత్వ భూమి ఆక్రమించాడని కక్షపూరితంగా నిందలు వేస్తున్నారన్నారు.అఖిలపక్ష నాయకులమని చెప్పుకునే చాలామంది పై భూకబ్జా ఆరోపణలు ఉన్నాయి కావాలని అతని పై పరువుకు భంగం కలిగిస్తున్నారని కోర్టుకు వెళ్లి పరువు నష్టం దావ వేస్తామని మాలమహానాడు మండల కమిటీ నిర్ణయం తీసుకున్నది.దమ్ముంటే అఖిల పక్ష నాయకులు తిరుమలాయపాలెం గ్రామంలో ఆక్రమించబడిన భూములు వెలికి తీయాలని మాలమహానాడు మండల ప్రధానకార్యదర్శి కాశిమల్ల మహేంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు పల్లి వినోద్, కాశిమల్ల శ్రీకాంత్,పల్లి ప్రణయ్ కుమార్, పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల నగర్ సమస్యలు పరిష్కరించాలని

జలాల్ పాదయాత్ర

కొత్తగూడెం అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: కొత్తగూడెం వెన్నెల నగర్ సమస్యల పరిష్కారంపై పోరు పాదయాత్రను సేవ్ కొత్తగూడెం, సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆధ్వర్యంలో గురువారం వెన్నెల నగర్ నుండి సమస్యల సాధన కోసం యాత్ర ప్రారంభించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం ముందు సాష్టాంగ నమస్కారం తెలిపి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగించిన ఈ యాత్రను ఉద్దేశించి సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ జలాల్ ప్రభుత్వము ప్రజాప్రతినిధులు వీటికి సమాధానం చెప్పాలని పలు ప్రశ్నలు సందించారు ఎమ్మెల్యే స్పందించాలని కోరారు.మునిసిపాలిటీ అవినీతిని మయంగా మారింది, మీ పాలనలో కూడా మార్పు రాదా? అని ప్రశ్నించారు.రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ పాలకవర్గం 36 వార్డుల డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను నిండా ముంచారు, ఇప్పుడు స్థల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే కూనంనేని కేవలం ఎమ్మెల్యే నే కాదు, రాష్ట్ర పేద ప్రజల ప్రతినిధి అని వేరే ప్రాంతాలకు వెళ్లి నిరుపేదల వైపున మాట్లాడుతున్నారని నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎందుకు మాట్లడటం లేదన్నారు. పట్టణంలో వివిధ నిర్వాసితులు 1152 ఉన్నారు,100 గజాలు 75 గజాలు చొప్పున ప్రభుత్వ స్థలం ఇచ్చింది, వారికి గృహాల మంజూరు చేయించడంకోసం ఎమ్మెల్యే హామీ ఇవ్వాలన్నారు. ఎర్రజెండాల రాష్ట్రాల లో లాగా నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా చేయండి, రాష్ట్ర ప్రజలకు ఎర్రజెండా ప్రతినిధి ఉంటే నియోజకవర్గం ఇలా మారుతుంది అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేయండని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న బలరాం నాయక్

మండల ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తా

మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్

గార్ల, నవభూమి, అక్టోబర్ 3: గార్ల మండలంలో నెలకొన్న ప్రధాన ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడు పోరిక బలరాం నాయక్ అన్నారు. మండలం పరిధిలోని తిర్లాపురం లో గురు వారం ఆలిండియా రాజీవ్ గాంధీ గోర్ భాయ్ మత్రో ఆత్మీయ సమ్మేళనం లో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయించడం తో పాటు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా పలు ఎక్స ప్రెస్ రైళ్లు, మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఖమ్మం జిల్లా కేంద్రం, ఇతర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టుతానని ప్రజలకు హామీ నిచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజలు ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని అందించాలని బలరాం నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రావూరి వెంకట్రామయ్య, కాంగ్రెస్ నాయకులు సూరపు రెడ్డి వెంకట్ రెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, భీముడు నాయక్, జాటోతు ఝాన్సీ లక్ష్మి, మాలోతు వెంకట్ లాల్, తాళ్ళపల్లి కృష్ణ గౌడ్,ఎం ఏ జలీల్, లచ్చిరాం నాయక్,శంషాద్ బేగం, హాతిరాం నాయక్, పృథ్వీ, సత్య నారాయణ రెడ్డి, రాము, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వర్గ పోరాటాలే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు పోరాడాలి: కందునూరి శ్రీనివాస్ పిలుపు

గార్ల, నవభూమి, అక్టోబర్ 3: వర్గ పోరాటాలే లక్ష్యంగా సిపియం పార్టీ శ్రేణులు క్షేత్ర స్దాయిలో పోరాటాలు సాగించాలని సిపియం పార్టీ గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.మండలం పరిధిలోని ముల్కనూరు గ్రామంలో పిట్టల ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన సిపియం గ్రామ శాఖ మహసభలో మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్లా చట్టాలను తీసుకురావడం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉన్న నిర్దిష్ట అంశాలను మారుస్తున్నారని, వ్యవసాయ రంగాన్ని నీరు గార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బహుళ జాతీ కంపెనీ లకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పజెప్పుతూ పేదల సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాలకులు మారుతున్న పేదల బ్రతుకు లలో మార్పులు రావడం లేదని నిత్యవసర ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులు,వ్యవసాయ కూలీలు,అసంఘటిత రంగా కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యహరి,వంగూరి వెంకటేశ్వర్లు,అలవాల సత్యవతి,జక్కా సత్యం,ఎల్లయ్య,రమేష్, బుజ్జి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఎం ముల్కనూరు శాఖ కార్యదర్శిగా రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
మహాసభలు

గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా

మెరుగైన వైద్యం అందాలి

- ◆ 100 శాతం గర్భిణీ మహిళలు ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి
- ◆ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

తెలంగాణ ప్రభుత్వం
ఖమ్మం జిల్లా

ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్03: జిల్లాలోని గర్భిణీ మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గర్భిణీ మహిళల వైద్య సేవలపై, గ్రామంలో పారిశుధ్యం పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణి స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. సబ్ సెంటర్ల వారీగా ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని అన్నారు. జిల్లాలో 100 శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్లకు, మెడికల్ అధికారులు, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, గర్భం దాల్చిన మహిళలను గుర్తించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రికి రిఫర్ కావాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలతో ట్యాగ్ చేయాలని, ప్రసవం సమీపంలో ఉన్న గర్భిణీ మహిళలను ఆశా కార్యకర్తలు నిరంతరం మానిటరింగ్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో అనీమియా కేసులను గుర్తించి వారికి అంగన్వాడి కేంద్రాల ద్వారా అవసరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఎన్.సి.డి. సర్వే లో వచ్చిన ఫలితాల ప్రకారం మందుల పంపిణీ పూర్తి స్థాయిలో జరగాలని, ఈ మందులను ప్రజలు వాడే విధంగా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాలలో సర్వే నిర్వహించాలని అవసరమైన నేపథ్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల అధికారులతో సమయాన్ని తీసుకుంటూ మెరుగైన పారిశుద్ధ్యం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: డీఎస్సీ 2024 అభ్యర్థుల ధ్రౌపత్రాల పరిశీలన సమర్థవంతంగా నిర్వహించాలని అభ్యర్థులకు ఎటువంటి సందేహాలు ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ సానుకూల వాతావరణంలో పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో డీఎస్సీ 2024 కు 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థుల ధ్రోపత్రాలన పరిశీలన సరళిని పరిశీలించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి పలు సూచనలు చేశారు. ధ్రువపత్రాల పరిశీలన ఐదవ తేదీ కల్లా పూర్తి కావలసి ఉన్నందున మరికొంతమంది సిబ్బందిని నియమించుకొని పరిశీలనా ప్రక్రియ త్వరితన పూర్తి చేయాలని అలాగే అభ్యర్థులకు గాని పరిశీలకులకు గాని ఎటువంటి సందేహాలు వచ్చినా వెంటనే రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకొని సందేహాన్నివృత్తిని చేసుకొని ఎటువంటి దోషాలకు తావు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. అభ్యర్థులతో మాట్లాడుతూ ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయించుకుని వెళ్లాలని తెలిపారు. అనంతరం వివిధ కౌంటర్లలో రూపాత్రాలను పరిశీలిస్తున్న సిబ్బందితో మాట్లాడి పరిశీలనా సరళిని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చిన అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ పరిశీలన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహిస్తున్న విద్యాశాఖను అభినందించారు.

సకాలంలో ప్రభుత్వ సిబ్బంది విధులకు హాజరు కావాలి

అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 03: కలెక్టరేట్ లో కలెక్టరేట్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లోని అన్ని విభాగాలలో పెండింగ్ ఫైల్స్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకొని, సకాలంలో వాటి డిస్పోజల్ కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ లో విధులు నిర్వహించే కలెక్టరేట్ సిబ్బంది ఉదయం 10-30 గంటల వరకు లాగిన్ కావాలని, సకాలంలో విధులకు హాజరు కావాలని, అదే విధంగా సాయంత్రం విధులు ముగించే సమయంలో కూడా లాగ్ ఔట్ తప్పనిసరిగా కావాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలకు యుజిసి అటానమస్ గుర్తింపు

ఛైర్మెన్ టి భరత్ కృష్ణ వెల్లడి

పాల్వంచ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థగా గుర్తింపు పొందిన అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల, 2008లో ప్రారంభించి మెరుగైన విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన యుజిసి కళాశాలకు స్వయం ప్రతిపత్తి (అటానమస్) ఇచ్చిందని అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలల ఛైర్మెన్ టి భరత్ కృష్ణ తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని యుజిసి తమ కళాశాలకు స్వయంప్రతిపత్తి హెూదాను ఐదు సంవత్సరాల వరకు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటానమస్ గుర్తింపు పొందిన ఏకైక కళాశాల అవడం ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా బి రవి కుమార్ మాట్లాడుతూ ఈ ఇంజనీరింగ్ కళాశాలలో సామర్థ్యత, ఆధునిక మౌళిక వసతులు, అనుభవం కలిగిన ఆచార్యులు ఉన్నారని గుర్తించి యుజిసి అటానమస్ ను ఇవ్వడం జరిగిందన్నారు. సాంకేతిక మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను , కోర్సులను కూడా మార్చుకోవచ్చున్నారు. కళాశాల డైరెక్టర్ డా ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ కళాశాలకు అటానమస్ దక్కడం గర్వకారణమ న్నారు. అటానమస్ మూలంగా సొంతంగా పరీక్షలు నిర్వహించుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా టి అవని మాట్లాడుతూ అటానమస్ రావడం ద్వారా అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి అధ్యాపక వర్గానికి మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి వెంకన్న, వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ కార్డు సర్వే

◆ కుటుంబ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

◆ కలెక్టర్ జితేష్ వి.పాటిల్

◆ సర్వేను స్వయంగా పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ గురువారం జిల్లాలో ప్రారంభమైంది. డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీ ల లోని వార్డులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.లక్ష్మీదేవిపల్లి మండలం లాల్ తండా పంచాయతీలో 171 కుటుంబాలు,పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో 330 కుటుంబాలు, దమ్మపేట మండలం అల్లిపల్లి పంచాయతీలోని 175 కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో 178 కుటుంబాలు, అశ్వాపురం మండలం అశ్వాపురం మండలం చందర్లపాడు పంచాయతీ లోని 190 కుటుంబాలు, మణుగూరు మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో 248 కుటుంబాలు, చర్ల మండలం పులిగుండాల గ్రామంలో 190 కుటుంబాలు, భద్రాచలం గ్రామ పంచాయతీలోని 9వ వార్డులో 280 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి గ్రామంలోని 175 కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలోని 178 కుటుంబాలు, ఇల్లందు మండలం పూబెల్లి పంచాయతీలోని 172 కుటుంబాలు మరియు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో 310 కుటుంబాలకు ఈ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డ్ లో కుటుంబ వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లు, పుట్టిన తేదీ, యజమానితో గల సంబంధం తదితర వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలనిఅధికారులకు తెలిపారు. అదే విధంగా కుటుంబంలో చనిపోయిన, వివాహం చేసుకొని వెల్లిన వారి వివరాలను తొలగించాలని అదేవిధంగా కొత్తగా వివాహమై కుటుంబంలోకి వచ్చిన వివరాలను,పిల్లల వివరాలను నమోదు చేయాలనితెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సర్వేలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో భాగంగా ఎటువంటి సందేహాలు వున్నా వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలి

◆ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

◆ అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలి

ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 3: జిల్లాలో గురువారం నుండి పైలట్ సర్వే క్రింద చేపడుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాములు తాండ గ్రామ పంచాయతీ లో చేపడుతున్న సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. సర్వే లో భాగంగా కుటుంబం నుండి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫోటోను కలెక్టర్ స్వయంగా మొబైల్ చేతపట్టి తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి పైలట్ సర్వే క్రింద నియోజకవర్గంలో 2 ప్రాంతాలు, ఒకటి పట్టణ, రెండోది గ్రామీణ ప్రాంతంలో ఎంచుకొని చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబంలో పెద్ద మహిళను కుటుంబ పెద్దగా చూపెట్టాలని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఐడి, కుటుంబం లో ఉన్న ప్రతి సభ్యునికి ఒక్కో ఐడి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వివరాల సేకరణలో ఆధార్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక రాష్ట్రం, ఒక కార్డ్ క్రింద రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డుగా ఉంటుందని ఆయన తెలిపారు. అధికారులకు వివరాలు అందించి, సర్వే కు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా రఘునాథపాలెం మండల ఎంపిడిఓ అశోక్ కుమార్, తహసీల్దార్ లూథర్ విల్సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు కట్టుదిట్టంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ సర్వే పూర్తి చేయాలి. ఫ్యామిలీ డిజిటల్ సర్వేపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్03: ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే నిర్వహణ పై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ఖమ్మం నగరంలో 54వ డివిజన్, రఘునాథపాలెం మండలంలోని జి.పి. రాములు తండాలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 2 ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 10 ప్రాంతాల్లో సర్వే ప్రారంభించామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 1 పట్టణ ప్రాంతం, 1 గ్రామీణ ప్రాంతం ఎంపిక చేసుకున్నామని, పాలేరు నియోజకవర్గం పరిధిలో మాత్రమే 2 గ్రామీణ ప్రాంతాలలో సర్వే జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ కుటుంబాల వివరాలు సేకరించాలని అన్నారు. ఈ వివరాల ద్వారా ప్రత్యేక ఐడితో కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందించనున్నట్లు, ఒక కుటుంబానికి ఒక ఐడి తోపాటు, ప్రతి కుటుంబ సభ్యునికి ఒక ఐడి కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సరైన సమయంలో అందించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో ముందస్తుగా ఆఫ్ లైన్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామని, వీటిని ప్రతిరోజు కంప్యూటర్ లో భద్రపరిచి హైదరాబాద్ కు ఏరోజుకారోజు వివరాలు అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారికి, ఫ్యామిలీ డిజిటల్ సర్వే కు సంబంధం లేదని, ప్రతి కుటుంబాన్ని సర్వే చేస్తామని అన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం తహసీల్దార్లు సిహెచ్. స్వామి, లూథర్ విల్సన్, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్ కుమార్, నగరపాలక సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఉపముఖ్యమంత్రి

భట్టి విక్రమార్క అమెరికా, జపాన్ పర్యటన

కొత్తగూడెం అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: గత నెల 24న ప్రారంభమైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అమెరికా, జపాన్ దేశాల అధికారిక పర్యటన గురువారంతో విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటనలో ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీ పి.రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా అంతర్జాతీయంగా ఉనికిలోకి వచ్చిన అత్యాధునిక గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలు, ఆధునిక మైనింగ్ విధానంలో అధికోత్పత్తిని సాధించే భారీ యంత్రాలు, వర్చువల్ రియాలిటీతో రక్షణ చర్యలు మొదలైనవి స్వయంగా పరిశీలించడమే కాక వీటిని రాష్ట్రంలో అమలు జరపడానికి శ్రీకారం చుట్టారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ మైనింగ్ ఎగ్జిబిషన్ మైనెక్స్-2024లో కోమత్సు, హిట్యాచి, క్యాటర్ పిల్లర్ వంటి ప్రముఖ కంపెనీలు ఉత్పత్తి చేసిన అత్యాధునిక షావెల్స్, డంపర్లు, కంటిన్యూయస్ మైనర్ యంత్రాలు, గనిలో ప్రమాదాలు జరగకుండా చూసే రక్షణ వ్యవస్థలను పరిశీలించారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో వర్చువల్ రియాలిటీ ద్వారా గని వెలుపలే ఉండి లోపల బొగ్గును తవ్వే సాంకేతికత ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సింగరేణి సంస్థ ఈ తరహా అత్యధిక బొగ్గు ఉత్పత్తిని సాధించే ఆధునిక యంత్రాలను సమకూర్చుకోవాలని, ప్రమాదరహిత సింగరేణిగా సంస్థను రూపుదిద్దడానికి ఆధునిక రక్షణ సాంకేతికతను అమలు చేయాలని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ను కోరారు. అమెరికాలో అతిపెద్ద హూవర్ జల విద్యుత్ డ్యామ్ ను సందర్శించిన సందర్భంగా అక్కడ అమలవుతున్న జల విద్యుత్ ఉత్పత్తి విధానాలు, రక్షణ చర్యలు తెలంగాణలో కూడా అమలు జరపాలని ఆయన ఎనర్జీ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ను కోరారు. జపాన్ పర్యటనలో యమనాషీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కేంద్రంలో గ్రీన్ హైడ్రోజన్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి వినియోగించే సాంకేతికతను, సోలార్ విద్యుత్తును నిలువ ఉంచే ఫ్యూయల్ సెల్స్ టెక్నాలజీని పరిశీలించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేపట్టనున్న నేపథ్యంలో ఈ రెండు పద్ధతులపై దృష్టి సారించాలని, తెలంగాణలో గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ వృద్ధికి యమనాషీ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే తోషిబా పరిశ్రమలను సందర్శించి అక్కడ ఉత్పత్తి అవుతున్న అత్యాధునిక ఫోటోవోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీటెక్నాలజీని పరిశీలించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ అవసరం ఎంతో ఉంటుందని, అలాగే అన్ని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే ఉద్దేశం ఉన్నందున ఫ్యూయల్ సెల్స్ ఆవశ్యకత కూడా ఉంటుందని శ్రీ భట్టి పేర్కొన్నారు. తోషిబా వారిని రాష్ట్రంలో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ, స్వయంగా గానీ ఫ్యూయల్ సెల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అలాగే రోహ్మ్ సెమీకండక్టర్ల పరిశ్రమను సందర్శించి అక్కడ జరుగుతున్న పలు రకాల సెమీకండక్టర్ లు, హై ఎఫిషియన్సీ బ్యాటరీలు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ సెమీకండక్టర్లు వంటివి పరిశీలించారు. సోలార్ విద్యుత్ కు ఇతర ఆధునిక పరిశ్రమలకు ఈ అత్యాధునిక సెమీకండక్టర్ల ఆవశ్యకత ఉన్నందున ఈ తరహా పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో చేయాలని వారిని ఆహ్వానించారు. అలాగే పానాసోనిక్ కంపెనీ వారితో కూడా ఆధునిక ఎలక్ట్రిక్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలపై చర్చించారు. జపాన్ రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బుల్లెట్ ట్రైన్ లో ఆయన స్వయంగా ప్రయాణించారు. అత్యంత వేగంతో ప్రయాణించే ఈ తరహా ట్రైన్ లను రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రైల్వే శాఖకు విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు. మొత్తం మీద రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఆయనతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం జరిపిన పర్యటన రాష్ట్ర విద్యుత్ రంగంలో అత్యాధునిక గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు, సింగరేణిలో రక్షణతో కూడిన అధికోత్పత్తి మైనింగ్ పద్ధతుల ఆచరణకు ఊతం ఇవ్వనుంది.

2 రోజుల్లో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

ఖమ్మం నగరం, నవభూమి, అక్టోబర్03: డీఎస్సీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్లా ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్.జి.టి. పోస్టుల అభ్యర్థుల కోసం 8 బృందాలు, ఎస్.ఏ. పోస్టుల అభ్యర్థుల కోసం 6 బృందాలు ఏర్పాటు ఆయన చేసినట్లు తెలిపారు. డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్.జి.టి. 508, స్కూల్ అసిస్టెంట్లు 855, ఎల్.పి. 49, పీఈటి లు 30 మంది మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి 2 రోజులలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, పాల్గొన్నారు

అమ్మవు నీవే అఖిల జగాలకు

తిరుమలాయపాలెం నవ భూమి, అక్టోబర్ 3 అమ్మలు గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కొలువుదీరింది దేవీ నవరాత్రులు ప్రారంభమైన సందర్భంగా ప్రతి ఊరిలో ప్రతి వాడలో అమ్మవారిని నెలకొల్పారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో అమ్మవారిని దర్శించుకునేందుకు తొలిరోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు పిండిప్రోలు గ్రామం తో పాటు మండలంలోని గ్రామ గ్రామాన అమ్మవారి మండపాలకు భక్తులు పోటెత్తారు తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించేలా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పిండిప్రోలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు తొలిరోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవిగా ప్రత్యేకంగా అలంకరించి హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు కనకదుర్గమాత ఉత్సవ కమిటీ సభ్యులు చామకూరి వెంకట్ చామకూరి రవికృష్ణ చామకూరి శరత్ కట్టొజు బ్రహ్మచారి పులుగుజ్జు మహేష్ కూరపాటి గణేష్ కట్టొజు లక్ష్మమ్మ కట్టోజు పూజిత తదితరులు పాల్గొన్నారు

డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

కొత్తగూడెం అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ లో భాగంగా జిల్లాకు కేటాయించిన ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు మరియు ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు సర్వేను అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమాచారం ఆధారంగా అధికారులు చేస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పైలట్ సర్వే ని పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఒక్క కుటుంబం వివరాలు తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలన్నారు. ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో మొబైల్ ఫోన్ లో ఫోటో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి

శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

వుయ్యూరు శ్రీనివాసరావు, నవభూమి ప్రతినిధి ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 3 : తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా క్రోధీనామ సంవత్సర శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవము లను గురువారం దాతలు, అర్చకులు,ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 5 గంటలకు స్వామివారికి సర్వాంగాభి షేకము,స్వామివారికి, అమ్మవార్లకు నూతన వస్త్రాల అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 4-30 నిమిషములకు చిత్తా నక్షత్రం మకర లగ్నమున శుభమంత్రోచారణలు, మంగళ వాయిద్యములు, భక్తుల గోవింద నామస్మరణల మధ్యన స్వామి వారి కోనేటి నుండి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు తీర్థం బిందె తీసుకొని వచ్చి యాగశాల ప్రవేశము కార్యక్రమం నిర్వహించడంతో నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు ప్రారంభ సూచికగా సాయంత్రం 6-30 నిమిషములకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్ర మూర్తి,కార్యనిర్వా హణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు- నిర్మల కుమారి దంపతులు, వేమిరెడ్డి వెంకట రెడ్డిల చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మమాట్లాడుతూ "కలౌ వెంకట నాయకః" అని స్తుతించబడు కళ్యాణ దాముడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు స్వయంగా వెలిసిన పరమ పవిత్ర ప్రాచీన పుణ్యక్షేత్రం జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయం అని అన్నారు. ఈ ఆలయంలో స్వామి వారు సాలగ్రామ శిలా రూపమున వెలసి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటుగా చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలకు ఇలవేల్పుగా ఆరాధ్య దైవంగా వెలుగొందుతూ వారి కామితార్ధముల నీడేర్చుచూ కోరినవారి కొంగుబంగారమై భక్తుల పాలిట కల్పతరువై సకల మొక్కుబడులు పొందుతూ నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా సకల వైభవములతో వెలుగొందు చున్నారని తెలిపారు. నేటి నుండి 12వ తారీకు శనివారం ఈ దివ్య క్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు క్షేత్ర సాంప్రదాయ అనుసారం జప,తప,అర్చన, హెూమాధికారములతో వైభవంగా నిర్వహిస్తారని 9వ తేదీ మూలాన నక్షత్రం నుండి 11వ తేదీ మహార్నవమి వరకు భక్తులచేత సామూహికంగా శ్రీ చండీ మహాయాగం నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి రోజు అమ్మవారిని వివిధ దేవత రూపాలలో అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. కావున భక్తులు ఇట్టి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి అమ్మవారి కృపాకటాక్ష ములకు పాత్రులు కాగలరని అన్నారు. శుక్రవారం అమ్మవారిని బాలా త్రిపుర సుందరి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోవేద పండితులు,అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

దుర్గా మాతకు మొక్కు చెల్లించిన బేబీ భార్గవి

◆ ఇందిరా నగర్‌లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

◆ పాల్గొన్న ఎమ్మెల్యే కోరం, మున్సిపల్ చైర్మన్ డీవీ

ఇల్లెందు టౌన్ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్ 10వ వార్డులో యువజన నాయకుడు మెరుగు కార్తీక్ ఆద్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే గా కోరం కనకయ్య భారీ మెజారిటీతో గెలిస్తే పట్టు వస్త్రాలు సమర్పిస్తానని ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సతీమణి బేబీ భార్గవి మొక్కుకున్నారు. ఆమె మొక్కుకున్న ప్రకారం ఇల్లెందు ఎమ్మెల్యే గా కోరం కనకయ్య భారీ మెజారిటీతో గెలుపొందారు. బేబీ భార్గవి తాను కోరిన కోరిక నెరవేరినందుకు గురువారం నవరాత్రులు ప్రారంభం రోజున దుర్గా దేవి మాతకు పట్టు వస్త్రాలు సమర్పించారు. బేబీ భార్గవి ఇంటి నుంచి ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సతీమణి బేబీ భార్గవి లు పట్టు వస్త్రాలు తీసుకుని వెళ్ళి దుర్గా మాత కు సమర్పించారు. ఎంతో ఘనంగా ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యువజన నాయకుడు మెరుగు కార్తీక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మడుగు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నవభూమి

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

చేప పిల్లల పంపిణీ పట్ల హర్షం

మత్స్య సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి

కల్లూరు, నవభూమి, అక్టోబర్ 3: మత్స్యకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా, ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టినందుకు ఆ సంఘ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం మత్స్యకారులు కల్లూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నా జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మట్టా రాగమయికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న 16,500 మత్స్యకారులతో 2,216 మత్స్య సంఘాలు ఏర్పాటు చేసి 850కి పైగా చెరువులలో తమ విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులకు అలుగులు పారి పెంచుతున్న చేపలు వరద నీటిలో కొట్టుకుపోయాయని, దీంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి వరదల్లో నష్టపోయిన వారికి ఇచ్చే సహాయంలో భాగంగా ప్రతి మత్స్యకారుల కుటుంబానికి రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, తల్లాడ పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల మత్స్యకారుల సంఘం నాయకులు చింతకాయల వెంకటేశ్వరరావు, లింగాల నారాయణ, శీలం వెంకటేశ్వరరావు, లింగాల వాణి, పద్దం శ్రీనివాసరావు, రాచబోయిన శ్రీను, నాగభూషణం, రామచంద్రరావు, వెంకయ్య, కారుమంచి శ్రీనివాసరావు, ఆదినారాయణతో పాటు మత్స్య సంఘ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

బనిగండ్లపాడు తక్కెళ్ళ పాడు ఆలయాల్లో దసరా ఉత్సవాలు

ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 3: మండల పరిధిలోని బనిగండ్లపాడు శ్రీ విజయ కోదండరామ స్వామి ఆలయంలో, తక్కళ్ళపాడు శ్రీ లలితా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా శ్రీ దేవీ శరన్నవరాత్రులను గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ ఆలయాల్లో అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, కోన సత్యం బాబు,శ్రీలం అక్కిరెడ్డి,ఎదురు కృష్ణారెడ్డి,జంగా గురు నాగిరెడ్డి,శీలం ఉమారెడ్డి, శీలం నాగభూషణ్ రెడ్డి, గూడూరుసత్యనారాయణ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ దేవి

శరన్నవరాత్రి మహోత్సవాలు

◆ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: మండల పరిధి లోని కేశవపురం, జగన్నాధపురం గ్రామాల మధ్య కొలువు తీరిన పెద్దమ్మ తల్లి ఆలయం లో గురువారం దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ ఉత్చావాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలశ స్థాపన చేశారు. పూజల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ఆలయానికి చేరుకో గానే ఆలయ ఈఓ రజని కుమారి, ఆలయ పూజారులతో కలిసి కూనం నేని కి ఎదురేల్లి కుంభపూర్ణం తో, ఆలయ మర్యాద లతో స్వాగతం పలికారు. అమ్మ వారి గర్భ గుడి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూజారులు ఆశీర్వ కూనంనేని కి చనాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది పట్టు శాలువాతో సాంబశివరావు ను ఘనంగా సన్మానించారు. శ్రీ దేవి శరన్నవ రాత్ర మహోత్సవాలను ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించాలని ఈఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఆలయ ఈవో రజినీ కుమారి, ప్రధాన అర్చకులు యం రవికుమార్ శర్మ, ఐ నర్సింహ మూర్తి, పి దుర్గ ప్రసాద్ శర్మ, పద్మనాభ శర్మ, సిపిఐ నాయకులు విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబా, పూర్ణ చందర్ రావు, సుధాకర్, గిరి,తదితరులు పాల్గొన్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మతల్లి గుడిలో పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడిలో) శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం జరిగిన ప్రారంభ పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం కార్యనిర్వహణాధికారి రజనీకుమారి ఆధ్వర్యంలో పూజారులు కొత్వాలను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బరిపటి వాసుదేవరావు, పెద్దమ్మతల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్లు ఎసవీఆర్కే ఆచార్యులు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్, గంధం నర్సింహారావు, బాదర్ల జోషి, గంధం సతీష్, అజ్మీరా రమేష్, బానోత్ బాలాజీ, ఉడుగుల రాము, బండి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కలెక్టరేట్‌లో

బతుకమ్మ వేడుకలు

ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 03: బతుకమ్మ సంబరాల్లో భాగంగా గురువారం రెండోరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన అటుకుల బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొని ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు పటిష్ట

ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి, అపాయింట్మెంట్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్
- కొనుగోలు సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- సన్న, దొడ్డు రకాల ధాన్యానికి వేరు వేరు కేంద్రాల ఏర్పాటు
- సీఎం రేవంత్ రెడ్డి

ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్03: ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు, డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాలపై ఆ సీరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాలపై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని సీఎం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా కమీషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఇతర రాష్ట్రాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్ళు, తరుగు ఆంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీ.ఎం.ఓ. అధికారులు సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన సూచనలు ముందస్తుగానే అందజేయాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సీఎం తెలిపారు. 11,652 టీచర్ల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దీనిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమీక్ష లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం, సన్న రకం ధాన్యం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి అధికారులతో మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో అవసరాలను పరిశీలించి మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారం రోజులలో సిద్ధం చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు, విస్తీర్ణంలో సాగుచేసిన సన్న రకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే షెడ్యూల్ ప్రకారం అవసరమైన ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. హర్వెస్టర్ తప్పనిసరిగా పాన్ పెట్టి వాడాలని దీనిని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ పరిశీలించాలని అన్నారు. అవసరమైన మేర టార్పాలిన్లు లు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 3 రోజులకు అవసరమైన మేర గన్నీ సంచులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలని అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్టులు అప్రమత్తం కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రావద్దని అన్నారు. జిల్లాలో దాన్యం కొనుగోలుకు సంబంధించి సమస్యలు తెలిపేందుకు జిల్లాలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఫిర్యాదులు, సమస్యలకు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

కొత్తగూడెం అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ లో భాగంగా జిల్లాకు కేటాయించిన ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు మరియు ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు సర్వేను అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమాచారం ఆధారంగా అధికారులు చేస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పైలట్ సర్వే ని పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఒక్క కుటుంబం వివరాలు తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలన్నారు.ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు.అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో మొబైల్ ఫోన్ లో ఫొటో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలకు యుజిసి అటానమస్ గుర్తింపు

చైర్మెన్ టి భరత్ కృష్ణ వెల్లడి

పాల్వంచ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థగా గుర్తింపు పొందిన అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల, 2008లో ప్రారంభించి మెరుగైన విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన యుజిసి కళాశాలకు స్వయం ప్రతిపత్తి (అటానమస్) ఇచ్చిందని అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలల ఛైర్మెన్ టి భరత్ కృష్ణ తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని యుజిసి తమ కళాశాలకు స్వయంప్రతిపత్తి హెూదాను ఐదు సంవత్సరాల వరకు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటానమస్ గుర్తింపు పొందిన ఏకైక కళాశాల అవడం ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా బి రవి కుమార్ మాట్లాడుతూ ఈ ఇంజనీరింగ్ కళాశాలలో సామర్థ్యత, ఆధునిక మౌళిక వసతులు, అనుభవం కలిగిన ఆచార్యులు ఉన్నారని గుర్తించి యుజిసి అటానమస్ ను ఇవ్వడం జరిగిందన్నారు. సాంకేతిక మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను , కోర్సులను కూడా మార్చుకోవచ్చున్నారు. కళాశాల డైరెక్టర్ డా ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ కళాశాలకు అటానమస్ దక్కడం గర్వకారణమన్నారు. అటానమస్ మూలంగా సొంతంగా పరీక్షలు నిర్వహించుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా టి అవని మాట్లాడుతూ అటానమస్ రావడం ద్వారా అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి అధ్యాపక వర్గానికి మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి వెంకన్న, వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ కార్డు సర్వే

◆ కుటుంబ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

◆ కలెక్టర్ జితేష్ వి.పాటిల్

◆ సర్వేను స్వయంగా పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ గురువారం జిల్లాలో ప్రారంభమైంది. డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీ ల లోని వార్డులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం లాల్ తండా పంచాయతీలో 171 కుటుంబాలు,పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో 330 కుటుంబాలు, దమ్మపేట మండలం అల్లిపల్లి పంచాయతీలోని 175 కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో 178 కుటుంబాలు, అశ్వాపురం మండలం అశ్వాపురం మండలం చందర్లపాడు పంచాయతీ లోని 190 కుటుంబాలు, మణుగూరు మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో 248 కుటుంబాలు, చర్ల మండలం పులిగుండాల గ్రామంలో 190 కుటుంబాలు, భద్రాచలం గ్రామ పంచాయతీలోని 9వ వార్డులో 280 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి గ్రామంలోని 175 కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలోని 178 కుటుంబాలు, ఇల్లందు మండలం పూబెల్లి పంచాయతీలోని 172 కుటుంబాలు మరియు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో 310 కుటుంబాలకు ఈ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డ్ లో కుటుంబ వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లు, పుట్టిన తేదీ, యజమానితో గల సంబంధం తదితర వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలనిఅధికారులకు తెలిపారు. అదే విధంగా కుటుంబంలో చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అదేవిధంగా కొత్తగా వివాహమై కుటుంబంలోకి వచ్చిన వివరాలను,పిల్లల వివరాలను నమోదు చేయాలనితెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సర్వేలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సర్వేలో భాగంగా ఎటువంటి సందేహాలు వున్నా వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా ప్రారంభ మైన శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి: మండల పరిధి లోని కేశవపురం, జగన్నాధపురం గ్రామాల మధ్య కొలువు తీరిన పెద్దమ్మ తల్లి ఆలయం లో గురువారం దేవి శరన్నవ రాత్రి మహెూత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ ఉత్సావాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలశ స్థాపన చేశారు. పూజల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ఆలయానికి చేరుకో గానే ఆలయ ఈఓ రజని కుమారి, ఆలయ పూజారులతో కలిసి కూనం నేని కి ఎదురేల్లి కుంభపూర్ణం తో, ఆలయ మర్యాద లతో స్వాగతం పలికారు. అమ్మ వారి గర్భ గుడి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూజారులు ఆశీర్వ కూనంనేని కి చనాలు అందచేశారు. ఈ సందర్బంగా ఆలయ సిబ్బంది పట్టు శాలువాతో సాంబశివరావు ను ఘనంగా సన్మానించారు. శ్రీ దేవి శరన్నవ రాత్ర మహెూత్సవాలను ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించాలని ఈఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఆలయ ఈవో రజినీ కుమారి, ప్రధాన అర్చకులు యం రవికుమార్ శర్మ, ఐ నర్సింహ మూర్తి, పి దుర్గ ప్రసాద్ శర్మ, పద్మనాభ శర్మ, సిపిఐ నాయకులు విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబా, పూర్ణ చందర్ రావు, సుధాకర్, గిరి,తదితరులు పాల్గొన్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మతల్లి గుడిలో పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడిలో) శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం జరిగిన ప్రారంభ పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం కార్యనిర్వహణాధికారి రజనీకుమారి ఆధ్వర్యంలో పూజారులు కొత్వాలను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బరిపటి వాసుదేవరావు, పెద్దమ్మతల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్లు ఎసవీఆర్కే ఆచార్యులు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్, గంధం నర్సింహారావు, బాదర్ల జోషి, గంధం సతీష్, అజ్మీరా రమేష్, బానోత్ బాలాజీ, ఉడుగుల రాము, బండి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.